అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 12 మార్చి 2023

వధూవరులు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవ్ పూర్

మహదేవ్‌పూర్ మండలం బెగ్లూర్ గ్రామంలో పేర్ని సారక్క- గట్టు స్వామి కుమారుడు శివ కుమార్-లావణ్య రిసెప్షన్ ఘనంగా జరిగింద. పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సతీమణి మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమెవెంట బీఆర్‌ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఫాతిమా ఫిస్ట్ వేడుకలకు పూర్తి ఏర్పాట్లు

- అన్ని శాఖల సహకారంతో వేడుకల నిర్వహణ
- ఫాతిమా మాత ఉత్సవాల ఏర్పాటు పై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం ఫాతిమా నగర్ నందు గల కేథడ్రాల్ చర్చి లో ప్రతి సంవత్సరం ఫాతిమా మాత ఉత్సవాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాల ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు దాస్యం వినయ భాస్కర్ అన్నారు. ఉత్సవాల ఏర్పాటుపై శనివారం ఫాతిమా కమ్యూనిటీ హాల్‌లో పోలీస్, మున్సిపల్, ఎలక్ట్రికల్ పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు అన్ని విధాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చారిత్రక నగరం వరంగల్ లో భద్రకాళి, కాజీపేట దర్గా, ఫాతిమా చర్చి లకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఫాతిమా చర్చి చారిత్రక కట్టడమన్నరు. మతసామరస్యానికి ప్రతికగా ఓరుగల్లు నగరం నిలుస్తుందని, ఫాతిమా మాత ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తు, విద్యుత్ దీపాల కొరకు ఎలక్ట్రికల్ విభాగం, ఫాతిమా మాత స్వరూపాన్ని రథం పై ఊరేగించడానికి రోడ్డు మరమ్మత్తులు, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంచినీటి ట్యాంకులు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ఉత్సవాలను మరింత అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల, విచారణ గురువు ఫాదర్ మర్రెడ్డి, కాజీపేట ఏసీపీ శ్రీనివాస్, సీఐ గట్ల మహేందర్ రెడ్డి, కార్పొరేటర్ మానస, కాజీపేట మున్సిపల్ డిసి జోన, మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్, ఏడి అరవింద, వెంకటేశ్వర్లు, సానిటరీ సూపర్వైజర్ భాస్కర్, ఎలక్ట్రికల్ డిఈ సాంబ రెడ్డి, ఏఈ శ్రీధర్, చర్చి కౌన్సిల్ ప్రెసిడెంట్ బొక్క దయాసాగర్, ఆర్ రాజ మోహన్ రావు, డాక్టర్ ఆరూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



- ఏప్రిల్ 5న ఢిల్లీలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చందు నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ లో శనివారం రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం అధ్యక్షతన జరిగిన రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అమ లు చేయడంతో కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల మండల సదస్సులో చందు నాయక్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక కూలీల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందన్నారు. పత్తి కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోకపోవడంతో పత్తి పంటకు సరైన మద్దతు ధర లేకపోవడంతో రైతుల బతుకులు అగమ్య గోచరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్య దళారులు రైతుల నుండి కనీస మద్దతు ధర కంటే తక్కువగా కొనుగోలు చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి చూపిస్తున్న గ్రామీణ ఉపాధి పథకా నికి నిధుల కోత పెట్టిందన్నారు. కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం కంటే నిధులు తగ్గించిందన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మికుల నడ్డి విరుస్తుందని మండిపడ్డారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదనూరి మదర్, ప్రజా సంఘాల నాయకులు శ్రీలత, కే బాబు, కుమార్, కే రమేష్, కే పద్మ, ధనమ్మ, జి శివాని, ఎం నరేష్, భాగ్య, జి వెంకటమ్మ, రాము, శోభ, సుగుణ, రేణుక, అనిత, సైదమ్మ, శారద, ఎల్లయ్య, యాకమ్మ, సోనర్సయ్య, సులోచన, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లకు చేరిన పరీక్షాపత్రాలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మార్చి 15 నుండి ఏప్రిల్ 1 వరకు జరిగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన పరీక్షా పత్రాలు ఆయా పోలీస్‌స్టేషన్‌లలో భద్రపరిచినట్లు ఇంటర్మీడియట్ అధికారి బైరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారరు. జనరల్, ఒకేషనల్ ప్రశ్నాపత్రాలను జనగామ పోలీస్‌స్టేషన్‌లో 10 పరీక్షా కేంద్రాలకు సంబంధించిన పత్రాలను, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 3 పరీక్షా కేంద్రాల పరీక్షా పత్రాలను, నర్మెట 1, దేవరుప్పుల 1, పాలకుర్తి 1, కొడకండ్ల 1, జాఫర్‌ఘడ్ 1, ప్రశ్నాపత్రాలలను, మొత్తం 18 పరీక్షా కేంద్రాల ప్రశ్నాపత్రాలను ఆయా కేంద్రాల పరిధిలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లలో భద్రపర్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఇఒ శ్రీనివాస్‌తో పాటు డిఈసి సభ్యులు అంజనేయులు, లలిత తదితరులు పాల్గొన్నారు. అనంతరం బైరి శ్రీనివాస్ చైతన్య పారా మెడికల్ కళాశాలను సందర్శించి చీఫ్ సూపరింటెంట్‌లకు, డిపార్ట్‌మెంట్ అధికారులకు తగు సూచనలు చేసి సలహాలను ఇచ్చారు.



లక్ష్య సాధన కోసం ముందుకు సాగాలి

- జిల్లా సివిల్ జెడ్జి నారాయణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

లక్ష్య సాధన కోసం విద్యార్థిని, విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగాలని భూపాలపల్లి జిల్లా సివిల్ జెడ్జి నారాయణ అన్నారు.మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని,న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దుబ్బపేటలో కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు పాఠశాల ప్రిన్స్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సివిల్ జెడ్జి మాట్లాడారు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.మహిళల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాలు, మహిళల కుటుంబ సమస్యల గురించి అవగాహన కల్పించారు.మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగలన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం సిఐ రంజిత్ రావు, పాల్గొన్నారు.



కుక్కల దాడిలో విద్యార్థికి గాయాలు

నవతెలంగాణ - శాయంపేట

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఐదవ తరగతి విద్యార్థి మధ్యాహ్నం ఇంటికి వెళ్తుండగా కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ ఘటన మండలంలోని కొత్తగట్టు సింగారంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన గంద్రాతి రమ అదే గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతుంది. పాఠశాలకు వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి వస్తుండగా కుక్కలు గుంపులుగా ఎగబడ్డాయి. కుక్క దాడిలో కుడి కాలుకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు. గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని మండిపడ్డారు. ద్విచక్ర వాహనదారులు వెళ్తున్న వారి వాహనాల వెంటపడి తరుముతున్నాయని, చిన్న పిల్లల మీదకి ఎగబడి కరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని కుక్కల బెడద నుండి కాపాడాలని కోరుతున్నారు.

అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులా....?

- ములుగు ఎమ్మెల్యే సీతక్క
- కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులా ? అని ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి శనివారం హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 6 వ డివిజన్ లో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్ - లష్కర్ బజార్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేసి పాదయాత్రను ప్రారంభించడం జరిగింది. కమ్మరి వాడ, మార్కెట్ సెంటర్ వెంకటేశ్వర మెడికల్ షాప్, పద్మశాలి వాడ, గణేష్ నగర్ - బొక్కల గడ్డ, ఈద్గా మీదుగా పాదయాత్ర సాగి సిక్కువాడ-కిషన్ పుర వద్ద ముగిసింది. ఈ సందర్భంగా కొద్ది సేపు ములుగు ఎంఎల్ఏ. సీతక్క పాద యాత్రలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, రాహుల్ గాంధీ సందేశాన్ని కరపత్రాల రూ పంలో ఇంటింటికి పంపిణీ చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా వినయ్ భాస్కర్‌కి అవకాశం ఇచ్చారు. మీ డివిజన్‌లో ఏం అభివృద్ధి జరిగిందో మీకు తెలుసు... ఎంఎల్ఏ గెలిచినా తర్వాత వాడ వాడ తిరుగుతూ సమస్యలపై వినతి పత్రం ఇవ్వండి అని వారు అన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమంలో ప్రజలతో ముఖా ముఖి కార్యక్రమం పెట్టి గతంలో మీ దగ్గర తీసుకున్న సమస్యల వినతి పత్రాలు ఎంత వరకు పరిష్కరించారో చెప్పమనండని అన్నారు. వాటిపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. ఎంఎల్ఏకు ముందు చూపు లేదని, కేవలం పేపర్ ల ప్రకటనలకే పరిమితం అయ్యారన్నారు. ఉద్యమ పార్టీ నుండి వచ్చాడని ప్రజలు పలుమార్లు గెలిపిస్తే ప్రజలకు చేసిన అభివద్ధి శూన్యం అన్నారు. కాంగ్రెస్ హయంలో ఉన్న గ్యాస్ ధర 400 వందలు ఉండే ఈ రోజు గ్యాస్ ధర మొన్నటి వరకు 12 వందలకు చేరుకుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు ఇండ్లు ఇచ్చి ఆదుకున్నాం తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇంతవరకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేద న్నారు. ప్రభుత్వాలు దేశ సంపదను చరిత్రను కొల్ల గోట్టేన్దుకే వచ్చాయని, ప్రజలకు సేవ చేసేందుకు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అగర్దీది శివాజీ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, బాబా భాయి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, వి. లక్ష్మి ప్రసాద్, ఎదులాపురం లక్ష్మణ్, నల్లా సత్యనారాయణ, ఏదులాపురం సతీష్, గూడూరు వెంకట సతీష్, బొమ్మతి రాకేశ్, బొమ్మతి చంద్రపాల్, మహమ్మద్ ఖాదిర్, అమర్, రెడ్డి రంజిత్, ఏ రమేష్, అవినాష్, రవి శంకర్, కోటేశ్వర్, రమేష్, నందు, తాజ్ ఖురిషి, వరుణ్, , డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎండుతున్న పంటపొలాలు..

- ఆదుకోవాలని రైతుల మెరుపు ధర్నా

నవతెలంగాణ-బచన్నపేట

మండలంలో పంటలు ఎండుతున్నయని ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య ఆధ్వర్యంలో శనివారం బచ్చన్నపేట చౌరస్తా లో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జిల్లా కిసాన్ అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డిలు పాల్గొని మాట్లాడారే. వరి పంటలు ఎండిపోతున్నాయని, తపాసుపల్లి రిజర్వాయర్లు నింపి ప్రతి చెరువు నింపితే కనీసం సగం పంట అయిన చేతికి వచ్చే అవకాశం ఉందన్నార్రు. ధర్నా చేస్తుండగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు.ఈ కార్యక్రమంలో, ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మెన్ చెరుకూరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గార్ల పాటి మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నిమ్మ కరుణాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ కార్యదర్శి లింగాల శ్యామ్ సుందర్ రెడ్డి, నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్,మండల కార్యదర్శిలు నుకల బుపాల్ రెడ్డి, అరుకల శ్రీనివాస్, అవధూత శ్రీనివాస్ లు,మండల %ంఎ% సెల్ అధ్యక్షుడు నల్లా మహేందర్, టౌన్ ఉపాద్యాక్షుడు అల్వాల రమేష్,బీసీ సెల్ బొమ్మేన రాజయ్య, సీనియర్ నాయకులు ,ఏనగల ,రాం రెడ్డి,పంది పెళ్లి ఎళ్ల రెడ్డి,సహాయ కార్యదర్శి నీల మల్లేష్ ,వలబోజు భాస్కరా చారి,నిమ్మ కరుణాకర్ రెడ్డి, అంజి గౌడ్,మహమ్మద్ పాషా, కూరకుల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర స్థితిలో గుండ్ల వాగు ప్రాజెక్ట్ తూములు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని గుండ్ల వాగు ప్రాజెక్ట్ తూములు అత్యంత ప్రమాదకర పరిస్థితిల్లో ఉన్నాయి. తూముల ప్రాంతంలో లాక్ ల పై భాగంలో వేసిన ఐరన్ షీట్ రేకులు తుప్పు పట్టి కూలిపోయే దశలో ఉన్నాయి. అక్కడకు వెళ్లి తూములను పరిశీలించేందుకు వెళ్లిన ప్రజలు అధికారులు కూడా జంకుతున్నారు. ఎక్కడ కూలిపోతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ చూస్తూ వెళ్ళిపోతున్నారు. అప్పుడేప్పుడో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో మండలంలోని కర్లపెల్లి గ్రామం శివారు గుండ్ల వాగు పై ఈ ప్రాజెక్టును నిర్మించారు పూర్తిగా మట్టి కట్టతో నిర్మితం కావడంతో ప్రాజెక్ట్ ఉధతికి కట్టతెక భారీ నష్టం సంభవించింది. తరువాత ప్లాన్ మార్చి సిసి కట్టడంతో నిర్మించారు. అయినా ఇప్పటివరకు దీనికి పంట కాలువలు లేకపోవడం తైబందీగా రెవెన్యూ పరిధిలోకి చేర్చకపోవడం తో నీటి పారుదలశాఖ పూర్తిగా బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తోంది. ఒక సిస్టం ప్రకారం నీటి వినియోగం లేకుండా పోయింది. షట్టర్ రాడ్ లు వంగిపోయాయి. తలు పులకు వాడిన రేకు తుప్పుబట్టి తూట్లు బడి నీరు లీకేజీల రూపంలో బయటకు వెళ్ళిపోతోంది. నీటిపారుదల శాఖ అధికారులు కళ్ళు తెరిచి చూసి ప్రాజెక్టు పరిస్థితిని అంచనా వేసి మరమ్మత్తులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

ప్రాజెక్టులు పట్టించుకోవాలి



ఈ ప్రాజెక్టు కింద అంత గిరిజన రైతులే ఎక్కువ శాతం వరి మరియు ఇతర పంటలను సాగు చేసుకుంటున్నారు. నీరు ఇలా వస్తది అలా అవుతది లీకేజీల వల్ల చాలా నీరు వధాగా పోతుంది. ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వం శ్రద్ధ పెట్టి లీకేజీలను అరికట్టినట్టయితే ప్రాజెక్టు నిర్మించిన లక్ష్యం నెరవేరుతుంది. ఈ ప్రాజెక్టుపై సరైన బాధ్యత లేకపోవడం వల్ల ముందున్న పొలాలు పడుతున్నాయి ఆయకట్టు చివరిలో ఉన్న పొలాలు ఎండుతున్నాయి ఇలాంటి పరిస్థితులు ముందు ముందు రాకుండా ప్రాజెక్టు నీరు వధా కాకుండా చర్యలు చేపట్టాలి.

- బానోత్ చిలకమ్మా. కర్ల పెల్లి.



రెగ్యులర్‌గా పాఠశాలలకు రాని ప్రధానోపాధ్యాయుడు

- విధుల నుంచి తొలగించాలి : ఎస్‌ఎఫ్‌ఐ, టిఏవిఎస్

నవతెలంగాణ - ములుగు

రెగ్యులర్ గా రాని ప్రధానోపాధ్యాయుడు మంకిడి బుచ్చయ్య ను విధుల నుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం(టిఏవిఎస్) సంయుక్తంగా డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు రమేష్, ఆది వాసి విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పూనెం పవన్ లు మాట్లాడారు. మంగపేట మండలం దేవనగరం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధా నోపాధ్యాయుడు మంకిడి బుచ్చయ్య ఒకరోజు వస్తే ఒక రోజు రాని పరిస్థితిలో ఉన్నారని దానితో విద్యార్థులు చదువుకోవాలంటే ఉపాధ్యా యులు లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమవు తున్నారని అన్నారు. తక్షణమే అటెండెన్స్ యాపులను పక్క దారి పట్టిస్తూ స్వంత పనులు చేసుకుంటూ విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నా ఉపాధ్యాయు లపై చర్యలు తీసుకోకుండా ఉన్నత అధికారులు నిమ్మకునిరే త్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. తద్వారా పాఠశాల లకు వెళ్లకుండా ఎక్కడపడితే అక్కడ యాప్ వేస్తూ విధులకు హాజరు కాకుండా విద్యార్థులకు విద్యను అందించకుండా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై ఉన్నతాధికారులు స్పందించాలన్నారు. తక్షణమే వారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆదివాసి విద్యార్థి సంఘం, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యశాఖ కమిషనర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, టిఏవిఎస్ నాయకులు జాగటి రవి తేజ, కోకిల శివ కేశవ్, మం డపల్లి, స్వామి, కోయిల బాలు తదితరులు పాల్గొన్నారు.

మరో నాగోబా రాజుపేట నాగులమ్మ జాతర



- నాగులమ్మ, సడాలమ్మల వన ప్రవేశంతో ముగిసిన జాతర
- వేలాదిగా తరలివచ్చిన గిరిజన, గిరిజనేతర సందర్శకులు





నవతెలంగాణ-మంగపేట

రాజుపేట(లక్ష్మీనర్సాపురం) శ్రీనాగులమ్మ జాతర అదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్ నాగోబా జాతరను పోలి ఉత్తర తెలంగాణలోని ములగు జిల్లాలో మరో నాగోబాను తలపిస్తుంది. రెండేళ్లకోసారి జరిగే నాగులమ్మ జాతరకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, అదిలాబాద్, హైద్రాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ నుండి పెద్ద ఎత్తున సందర్శకులు తరలిరావడంతో వైభవంగా జరిగింది. ఈ నెల 7 నుండి మండె మెలిగే కార్యక్రమంతో ఆరంభమై 11 శనివారం నాగదేవత, సడాలమ్మల వన ప్రవేశంతో జాతర ముగిసింది. జాతర నేపథ్యంలో ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ బాడిశ రామకష్ణస్వామిజీ, ప్రధాన పూజారి బాడిశ నాగ రమేష్ ల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. శ్రీనాగులమ్మ జాతరను ప్రతి రెండేళ్లకోసారి బాడిశ వంశస్థులు జరిపిం చడం ఆనవాయితీగా వస్తుంది. మంగపేట మండలంలోని రాజుపేట(లక్ష్మీనర్సాపురం)లో వెలసిన ఆదివాసుల ఆరాధ్యదైవం నాగులమ్మను బాడిశ వంశస్తులు ఐదు తరాలుగా తమ ఇలవేల్పుగా కొలుస్తున్నట్లు చరిత్ర ఉంది. బాడిశ రామకష్ణ స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయం నిర్మించి ఐదు దశాబ్దాలుగా రెండేళ్లకోసారి పాల్గున శుద్ధ పౌర్ణమి నాడు జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. జాతరలో శ్రీనాగులమ్మ కళ్యాణంలో త్రిశూలధారిణిగా, శంకుచక్రధారిణిగా, అభయహస్తరూపిణిగా, శివరూపిణిగా దర్శణమిచ్చి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులతో కొలువబడుతుంది. మహాజాతరలో వేలాదిగా తరలివచ్చిన సందర్శకుల నడుమ ఆలయ వ్యవస్థాపక ట్రస్టీ బాడిశ రామకష్ణ స్వామీజీ లోక కళ్యాణార్థం నిప్పులలో నడిచి తన అసమాన భక్తిని చాటడం ఇక్కడ ప్రత్యేకం. ఐదు రోజుల పాటు వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీ సందర్శకులు సాంప్రదాయ నత్యాలు, ఆచార వ్యవహారాలు వెల్లివిరిసేలా తమ ఇష్టదైవాన్ని కొలవడంతో ఆ ప్రాంత ప్రజలకు శ్రీనాగదేవత ఇష్టదైవంగా వెలుగొందుతుంది. ఐదు రోజుల మహ జాతర శనివారం ఆదివాసీ ఆరాధ్య దేవతల వన ప్రవేశంతో ముగిసినట్లు ప్రకటించారు.



కాళేశ్వరం ఆలయాన్ని కర్ణాటక ఐజీ సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శనివారం కర్ణాటక ఐజి రాజశేఖర దర్శించుకున్నారు. వారిని ప్రధాన రాజగోపురం నుండి అర్చక స్వాములు మర్యాద పూర్వక స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ శుభానంద అమ్మవారి దర్శనానంతరం అర్చక స్వాములు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేడు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ , ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - ములుగు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు(ఆదివారం) జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్ లో ఉదయం 9:30గంటలకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ చైర్మన్,ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ శనివారం తెలిపారు. మహిళల సాధికారత,చట్టాలపై అవగాహన,స్వయం సహాయక రంగాలలో రాణించడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమంతో పాటు సాంకతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తస్లీమా పేర్కొన్నారు, మహిళా దినోత్సవం కార్యక్రమానికి మహిళామణులందరూ ఆహ్వానితులేనని, మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆమె తెలిపారు.



రామాలయ ప్రహరీ నిర్మాణానికి రూ.2 లక్షలు అందిస్తా : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామములో శనివారం రామాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క హాజరై మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. యువకులు గుడి నిర్మాణం కోసం ముందుకు రావడం సంతోషకరం అన్నారు. యువకులకు గ్రామ ప్రజలు సహకరించి గుడి నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని అన్నారు. నా వంతుగా గుడి ప్రహరీకి రెండు లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు సరాసాని రవీందర్ రెడ్డి, గ్రామ ప్రజలు యువకులు ఉన్నారు.



మేడారంలో జనచైతన్య కళయాత్ర

వనదేవతలకు మొక్కులు సమర్పణ

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు గట్టమ్మ దేవాలయం నుండి ప్రారంభించిన జన చైతన్య కళాయాత్ర బందం శనివారం మేడారం చేరింది. వనదేవతలకు మొక్కులు సమర్పించి మేడారం, ఊరటం, గ్రామపంచాయతీలలో కోరిక శ్యామల్ నాయక్ ఆధ్వర్యంలో కళాబందం స్వచ్ఛభారత్, మూఢనమ్మకాలు, ఓటు చైతన్యం, అక్షర దీపిక, తదితర సామాజిక అంశాలపై ప్రజలలో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా జాగతి కళ చైతన్య నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పోరిక శ్యామల నాయక్ మాట్లాడుతూ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రజలను చైతన్యం చేయాలనే ఆకాంక్షతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. వివిధ గ్రామాల్లోని ప్రజలు ఈ కళాజాత పాటలు విని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలందరూ మారి విద్యావంతులై ఓటును సద్వినియోగం చేసుకోవాలని మూఢనమ్మకాలను రూపుమాపాలని తెలిపారు. కార్యక్రమంలో కళాబందం అధ్యక్షులు బుసిగొండ రవీందర్, బోదానంద దాసి వనమాల, ఎస్సీ సెల్ నాయకులు ఇనుముల రంజిత్, బొచ్చు అరుణ్ కుమార్, కురివి చిరంజీవి, బొమ్మకంటి అరుణ్, రేణిగుంట్ల శ్రీధర్, పి సరిత తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-జనగామ

పట్టణంలోని అగాపే గుడ్ షెపర్డ్ హైస్కూల్ లో శనివారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ కె జయమని జాన్ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డీఈవోగా అరవింద్, డిప్యూటీ డిఇఓగా కీర్తి రాణి,ఎంఈఓగా ధీరజ్,ఆర్జేడీగా ప్రవీణ్, కరస్పాండెంట్ గా స్పందన,ప్రిన్సిపల్ గా విశాల్, ఇన్చార్జిగా ప్రేమ్ సుందర్ వారి పాత్రలు పోషించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరెస్పాండెంట్ జయమని జాన్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆశించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ చేయకుంటే బీజేపీని పాతరేస్తాం

ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ


నవతెలంగాణ-జఫర్‌గడ్

మాదిగల సంగ్రామ పాదయాత్ర ఎనిమిదోరోజు శనివారం మండలంలోని జఫరగఢ్,హిమ్మత్ నగర్,తిమ్మాపురం,తమ్మడపల్లి-జి గ్రామాలలో కొనసాగింది. ఎంఎస్పిఎస్ మండల ఇంచార్జి చింత ఎల్లస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి తాటికాయల హరికష్ణ మాదిగ ఘన స్వాగతం పలికారు. పాదయాత్ర నాయకుడు ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ దేశంలో గత ఏడు దశాబ్దలకు పైగా తమ జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను ఏకపక్షంగా దోచుకుంటున్న కులాలకు తొత్తుగా వ్యవహరిస్తూ, ఇప్పటికి రిజర్వేషన్ల కోసం నిరీక్షిస్తున్న కులాలకు బీజేపీ ద్రోహం చేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పండిట్ దీన్ దయల్ అంత్యోదయ సిద్ధాంతానికి స్ఫూర్తిగా ఉందని ప్రకటించిందన్నారు. దేశంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ నేటికీ తొమ్మిది ఏండ్లుగా వర్గీకరణ చేయకుండా మోసం చేసిందని అన్నారు. బీజేపీకి తెలంగాణలో రాజకీయంగా ఎదగాలనే ఉంటే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం బీజేపీ ప్రభుత్వ మెడలు వంచేందుకు మరో యుద్దానికి సిద్ధం అన్నారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల సంగ్రామ పాదయాత్రలు చేపట్టామని అన్నారు. ఏప్రిల్ 4న హైదరాబాద్ ను ముట్టడిస్తామని అన్నారు. ఈ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు మాజీ ఎంపీటీసీ తటికాయల ఎల్లయ్య , సందు మహేందర్ జలగం శ్రీనివాస్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, మంగపెళ్లి రాజు మాదిగ,కందుకూరి అశోక్, శశికుమార్, కిరణ్ మాదిగ, వంశీ మాదిగ, తాటికాయల మాదిగ, పరమేష్, రాజు మాదిగ, శ్రీను,మోజేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీటలు వారుతున్న సీసీ రోడ్లు..

నవతెలంగాణ-గోవిందరావుపేట

నాణ్యత లోపాలతో నిర్మించిన సిసి రహదారులు పక్కున పగిలిపోతున్నాయి. మండలంలోని కర్లపల్లి పంచాయితీ గ్రామంలో ఇటీవల వర్షాకాలంలో నిర్మించిన సిసి రహదారులు పగుళ్లకు దారితీసాయి. సంబంధిత గుత్తేదారు నాణ్యత లోపాలతో నిర్మించడం వల్లే పగుళ్ల వచ్చాయని ఆ వీధి కుటుంబాల ప్రజలు తెలుపుతున్నారు. తాము చెప్పిన గుత్తేదారు పట్టించుకునే పరిస్థితులు లేవని అంటున్నారు. ప్రస్తుతం వస్తున్న సిసి రహదారులు కూడా వాగులో దొరికే ఇసుకతో తక్కువ ధర సిమెంట్తో నిర్మిస్తున్నారని వారు తెలుపుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గతంలో పోసిన రహదారుల పరిస్థితి ఇలా



ఉందని ప్రస్తుతం అదే గుత్తేదారు మళ్లీ ఎన్ఆర్ఈజీఎస్ లో భాగంగా మళ్లీ సిసి రహదారులను పోస్తున్నారని దీనిని బట్టి పనులు ఎలా కొనసాగుతున్నాయో అర్థమైపోతుందని ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు గుత్తేదారు ఒకరినొకరు పూర్తిస్థాయిలో అర్థం చేసుకోవడం వల్లే గతంలో నాణ్యత లోపాలతో నిర్మించిన సదరు కాంట్రాక్టర్ కి మళ్లి సిసి రహదారులను నిర్మించే అవకాశం కల్పించారంటే దానిలో మర్మం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సదరు శాఖ అధికారిని వివరణ కోరగా గత ఆగస్టులో నిర్మించిన సీసీ రహదారుల పరిశీలన అనంతరం కొంత బిల్లు నిలిపివేసినట్లు తెలుపుతున్నారు. గతంలో పనులు సక్రమంగా చేయని వ్యక్తికి మళ్లీ పనులు ఎలా అప్పగించారు అనగా గ్రామపంచాయతీ వీడిసి ఉండడంవల్ల గీయడం జరిగిందన్నారు. సదరు రహదారు నిర్మాణాలు చేస్తున్న వ్యక్తి గ్రామానికి చెందిన స్థానికుడు అయినందున ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యతతో నిర్మించి గ్రామస్తుల మండలను పొందాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సొంత ఊరిలో మంచి రహదారి నిర్మించాలి



సీసీ రహదారులు నిర్మిస్తున్న వ్యక్తి సొంత ఊరు వాడే అయినందున నాణ్యతతో నిర్మించి ఎక్కువ కాలం మన్నికతో ఉండే విధంగా చూడాలని కోరుకుంటున్నాం. ప్రజల సొమ్ముతో నిర్మించిన రహదారులు పక్కున పలిగిపోతుంటే చూడలేక పోతున్నాం అంతేకాక పూరి మనిషే కాబట్టి గట్టిగా ప్రశ్నించలేకపోతున్నాం. అధికారులు జోక్యం చేసుకొని రహదారులను నాణ్యతతో నిర్మించేలా చర్యలు చేపట్టాలి.

: రూప వత్ లక్ష్మి కర్లపెల్లి గ్రామస్తురాలు

అధికారులకు హెల్మెట్ కావాలి.... కార్మికులకు క్యాంటీన్ వద్దా?

నవతెలంగాణ- కోల్ బెల్ట్

సింగరేణిలో అధికారులకు కార్మికులు హెల్మెట్ ధరించి విధులకు వస్తున్నారా? లేదా ? అని చూస్తున్నారు కానీ గనులలో క్యాంటీన్, వసతులు వున్నాయా లేదా అని పట్టింపు వద్దా అని యాజమాన్యాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎస్సీఈయు-సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య నిలదీశారు. శనివారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే-1 గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ కార్మికుల సేఫ్టీ గురించి ఆలోచిస్తూ హెల్మెట్ పెట్టుకోమని చెప్పే అధికారులు గనులపైన కార్మికులకు క్యాంటీన్ సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు శ్రద్ధ చూపించడం లేదని మండిపడ్డారు. కార్మికుల సంక్షేమానికి ఉన్న నిధులను సైతం సరిగా ఖర్చుపెట్టక పోగా అవసరం లేని విషయాలపై శ్రద్ధ చూపుతున్నారని దుయ్యబట్టారు. వేసవి



కాలం సమయంలో గనులపై ఫ్రిజ్‌లు పనిచేయకున్నా, సెక్యూరిటీ పోస్టులలో ఫర్నిచర్ సరిగ్గా లేకున్నా, ఫ్యాన్ లేకున్నా పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఉత్పత్తి పై శ్రద్ధ చూపే అధికారులు కార్మికుల సంక్షేమాన్ని సైతం పట్టించుకోవాలని, వారికి యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగా ఏదైనా సమస్యలు తలెత్తి తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు వంగాల రామస్వామి, ట్రెజరర్ తోట రమేష్, శ్రావణ్, నరసింహులు, జనార్ధన్ పాల్గొన్నారు.

హరి హర క్షేత్రస్త్రలో ధ్వజ స్తంభాల అంకురార్పణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న హరిహర క్షేతంలో శనివారం ధజస్తంభాల అంకురార్పణ కార్యక్రమాన్ని వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. కన్నుల పండుగ గా దేవత మూర్తులకు అభిషేకస్త్ర జరిగింది. భక్తులు బియ్యము గాని తమ పొలాల యందు పండించిన ఏదైనా ధాన్యం, పుష్పములు, ఫలములు, కానుకలను సమర్పించుకొన్నారు. పరాశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మితమవుతున్న ఈ హరిహర క్షేత్రం



ఆదివారం పెద్ద పండగ దేవత మూర్తుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ అధినేత డాక్టర్ పిఎంకె గాంధీ తెలిపారు .

విద్యార్థులకు 40 డెస్క్ బెంచీలు అందించడం హర్షనీయం

సర్పంచ్ మేకల మహేందర్

నవతెలంగాణ - ములుగు

మండలంలోని నారాయణపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం టెక్ వేవ్ కంపెనీ వారు 40 డెస్క్ బెంచీలు,క్రీడా వస్తువులు అందించడం అభినందనీయమని నారాయణపూర్ సర్పంచ్ మేకల మహేందర్ అన్నారు. నారాయణపూర్ పాఠశాలలో డిసెంబర్ లో సందర్శించిన టెక్ వేవ్ బందానికి గ్రామ సర్పంచ్ పిల్లలు కూర్చోవడానికి బెంచీల కొరత ఉందని,క్రింద కూర్చుంటున్నారని తెలుపగా వెంటనే స్పందించి టెక్ వేవ్ కంపెనీ అధినేత గుమ్మాడపు దామోదర్ రావు ,వనజ లు సహాయ సహకారాలతో టెక్ వేవ్ బృందం 1.85 లక్షల విలువ గల 40 డెస్క్ బెంచీలు,క్రీడా వస్తువులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల మహేందర్ మాట్లాడుతూ అడగగానే నారాయణపూర్ పాఠశాల కు 40 బెంచీలు అందించిన టెక్ వేవ్ కంపెనీ వారికి ధన్యవాదములు తెలిపిపారు. టెక్ వేవ్ కంపెనీ చేసిన వితరణ అందరికీ ఆదర్శ ప్రాయమని, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైనవని ప్రధానో



పాధ్యాయులు కారు రేణుక సంతోషం వ్యక్తపరిచారు. కంపెనీ బృందం ప్రభుత్వ పాఠశాలకు ఇంకా ఏ సాయం చేయడానికి అయినా మేము సిద్ధమని, నిరుద్యోగ యువత కు కూడా ఉద్యోగ కల్పన కై మా వంతు కృషి చేస్తామని ప్రకటించారు. టెక్ వేవ్ కంపెనీ అతి త్వరలో వరంగల్ కు కూడా విస్తరించ బోతుందని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్ వేవ్ కంపెనీ బందం బోల్నేని విష్ణు వర్ధన్, శ్రీకొండ రవికుమార్,క్రోవి అంజనీ కుమార్, ఖాదరి ఉపేందర్,సంపత్ ,ఉపాధ్యాయులు ఆదిమూల వెంకటేష్,తీగల శ్రీధర్ రెడ్డి,అంతటి వెంకటేశ్వర్లు,పోతు రాజశేఖర్ పాల్గొన్నారు..



సామాజిక న్యాయ వేదిక జిల్లా యూత్ అధ్యక్షులుగా గవిడి నాగబాబు

నవతెలంగాణ - ములుగు

సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా యూత్ అధ్యక్షులుగా గవిడి నాగబాబు, ప్రధాన కార్యదర్శి గా దబ్బ గట్ల శ్రీకాంత్ ను నియమిస్తూ సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు చల్ల లింగయ్య పటేల్ ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. నాగబాబు, శ్రీకాంత్ లు తుడుం దెబ్బ ఉద్యమంలోప్రధాన పాత్ర పోషించారని, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులుగా తెలంగాణ ఉద్యమంలో కీలక నిర్ణయాలు తీసుకుని ఉద్యమాన్ని ఉదతం చేసి యువకులుగా పేరుకలదన్నారు.ఆదివాసీ యువత సమాజానికి అవసరం గా బావించి న చల్లా లింగయ్య పటేల్ వీరి సేవలను గుర్తించి సామాజిక న్యాయం కోసం జరుగు పోరాటం లో యువత పాత్ర అవసరం గా బావించి నియమాకం చేశారు. ఈ పదవులు రావడానికి కృషి చేసి న వారికి వారు కతజ్ఞతలు తెలిపారు.

అనారోగ్యంతో రైతు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

అనారోగ్యంతో ఓ రైతు, బిసి సంఘం నాయకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వల్లెంకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల,కుటుంబ సభ్యుల పూర్తి కథనం ప్రకారం మండలంలోని వల్లేంకుంట గ్రామానికి చెందిన కటకం రాజయ్య(47) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా రెండు రోజుల క్రితం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మతి చెందినట్లుగా తెలిపారు. మతుని కుటుంబానికి పలువురు ప్రజాప్రతినిధులు, బిసి సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.



వాణి హైస్కూల్లో స్వయం పాలన దినోత్సవం..

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని వాణి హైస్కూల్లో శనివారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి చదువుకున్న విద్యార్థులకు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలుగా జి గీతిక, డీఈవోగా స్టాలిన్, ఎంఈఓగా దిద్దిగా నంది కృష్ణ, డిప్యూటీ డిఇఓగా ఎం సాయి సందీప్ వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడారు. న్యాయ నిర్ణేతలుగా పృధ్వీరాజ్ ,రాజమౌళి , నరసింహారెడ్డి వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్వేత, శ్రీలత,సౌజన్య, పర్వీన్ గౌస్, సత్యం,కనుకయ్యయ, బాబు, వాణి , రవళి, శైలజ, మమత, శారద, పాల్గొన్నారు.

ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల భూపతిపూర్ గుత్తి కాయగూడంలో ఇటీవల నాలుగు రోజుల క్రితం మంగళవారం పురుగుల మందు తాగి పూనెం దేవి, పోదెం విమల గొత్తి కోయ ఆదివాసి గిరిజన ఇద్దరు వివాహితలు మృతి చెందిన విషయం విధితమే. అది తెలుసుకున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డిటి) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, ఏరియా టీం లీడర్ (ఏటీఎల్) రెండు కుటుంబాలకు ఆరు నెలలు సరిపోయే బియ్యం, ఉప్పు, పప్పు, మంచి నూనె నిత్యవసర సరుకులు శనివారం స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఏరియా టీం లీడర్ లక్ష్మయ్య మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్ డి టి) ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు, ఆదివాసి గిరిజనులకు నాణ్యమైన విద్య, ప్రాథమిక ఆసుపత్రి, ఆరోగ్య సంరక్షణ, గహ, ప్రాథమిక సేవలు అందిస్తుందని తెలిపారు. మహిళల సాధికారతకు వైకల్యాలున్న, గిరిజన వర్గాల ప్రజలకు, సంస్కృతి క్రీడల ద్వారా భవిష్యత్ తరాల సంభావ్యతను పూర్తిగా



నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ సేవలు మరువలేని అని, గుత్తి కోయ ఆదివాసి గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలను బడికి పంపించి విద్యావంతులు చేయాలని సూచించారు. మద్యం బంద్ చేసి క్రమశిక్షణతో వదులుకోవాలని, అసాంఘిక కార్యక్రమాలకు, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఏరియా టీమ్ లీడర్ లక్ష్మయ్య స్థానిక ఎస్సై వెంకటేశ్వరరావు, ఆర్ డి టి సంస్థ సి వో రామకష్ణ, రమేష్ ఎస్సై గన్‌మెన్ అప్పల రమేష్, జాజా సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి ఒంటిపూట బడులు. !

ఇంకా వెలువడని ఉత్తర్వులు

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే బుధవారం నుంచి ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట నడవనున్నాయి. ఇప్పటివరకు విద్యాశాఖ దానిపై ఉత్తర్వులు జారీ చేయకపోయినా ప్రతి విద్యా సంవత్సరం మార్చి 15 నుంచే ఒంటిపూట బడులు నడుస్తాయని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. త్వరలో అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నాయి. ఒంటిపూటపై గత ఏడాది మార్చి 14న విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. అన్ని పాఠశాలలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయి. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ఒంటిపూట బడుల నేపథ్యంలో ఎలా జరపాలన్న సందిగ్ధత ఉపాధ్యాయుల్లో నెలకొని ఉంది. దానిపై విద్యాశాఖ స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారం కూడా ఇస్తున్నందున విద్యాశాఖ ఏం చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.



హేమాచలంలో ఏఎస్పీ పూజలు

నవతెలంగాణ-మంగపేట

ఏటూరునాగరం డివిజన్ ఏఎస్పీ సంకీర్త్ శనివారం మండలంలోని శ్రీహేమాచల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఎస్సై తాహిర్ బాబా పోలీస్ సిబ్బందితో ఆలయానికి చేరుకున్న ఏఎస్పీకి ఆలయ అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం చింతామణి సెలయేరు, దైత అమ్మవారిని దర్శించుకున్న సంకీర్త్ గర్భాలయంలోని స్వామికి తిల తైలాభిషేకం, అర్చనలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ, స్వామి వారి విశిష్టతలను వివరించి శేషవస్త్రాలతో ఆశ్వీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేసారు.

ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీను బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల ప్రధానకార్యదర్శి మాడుగుల పవన్ శర్మ గారి మేనల్లుడు సూర్య మైత్రేయ శర్మ ఉపనయన కార్యక్రమంలో యువనేత శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. ఆయన వెంట మహదేవపూర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు

నవతెలంగాణ-మహదేవపూర్

మండలం బేగ్లూర్ గ్రామంలో పేర్ని గట్టు స్వామీ-సారక్క కుమారుడు శివ కుమార్-లావణ్య వివాహం జరగింది. వధూవరులను యువనేత శ్రీ దుద్దిల్ల శ్రీను ఆశీర్వదించారు. మండల కేంద్రంలోగొర్రె శంకరయ్య కూతురు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల యూత్ అధ్యక్షులు కటకమ అశోక్, మండల కాంగ్రెస్ నాయకులు మహదేవపూర్ బెగుళూరుగ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గురుమూర్తి మరణం దురదృష్టకరం : ఎస్టీయూ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బుచ్చంపేట పంచాయతీ కార్యదర్శి బండ్ల గురుమూర్తి అకాల మరణం దురదష్టకరమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ విచారం వ్యక్తం చేశారు. శనివారం గురుమూర్తి స్వగ్రామం నిమ్మగూడెం గ్రామపంచాయతీ చింతకుంట సందర్శించి గురుమూర్తి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ విధులకు హాజరయ్యే నిమిత్తం ఉదయమే తాడ్వాయి నుండి వెళ్తున్న క్రమంలో పొగమంచు కారణంగా రోడ్డునిలిచిన వాహనాన్ని ఢీ కొని రోడ్డు ప్రమాదానికి గురయ్యారుని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుమూర్తి కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ జిల్లా సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య, టిడబ్ల్యూటియు బాధ్యులు పొదెం కష్ణప్రసాద్, జబ్బ రవి, సున్నం బుచ్చయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బంగారునాయుడు, ఏటూరునాగారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మ%శీ%చర్ల రవి, వీరభద్రం, వాంకుడోత్ రాంబాబు, మండల ఉపాధ్యాయులు గుండారపు శ్రీనివాస్, కొమరం నాగేశ్వరరావులు పాల్గొన్నారు

అధైర్య పడవద్దు అండగా కాంగ్రెస్ పార్టీ

ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు అన్నారు.శనివారం మండలం లోని పెద్దతుండ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతిచెందిన బండారి నరసింహారావు తల్లి స్వర్గస్తులైనందున వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అడ్డువాళ్ళపల్లి గ్రామ సర్పంచ్ రాజు నాయక్ గారు సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప ముండయ్య , బానోతు కిషన్ గారు తాటికొండ కుమారస్వామి, డాక్టర్ రవి , అడువాల మహేష్ , తోగారి శ్రీనివాస్ , అడువాల శ్రీనివాస్ గారు మండల రాహుల్ పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తామని నగదు వసూలు

నవతెలంగాణ-కాజీపేట

ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసి తిరిగి డబ్బులు చెల్లించకుండా మోసం చేసిన వారిపై కాజీపేట పోలీస్ స్టేషన్లో శనివారం కేసు నమోదయింది. సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు కాజీపేట దర్గా కు చెందిన కసంశెట్టి శ్రీకాంత్ భార్య శ్రీలత ఇద్దరు కలిసి, కాజీపేట దర్గా అఫ్జల్ నగర్ చెందిన ఇందిర రాధ భర్తకు రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ఇందిరా రాధ వద్ద 27 లక్షల రూపాయలు తీసుకోవడం జరిగింది, ఉద్యోగం ఇప్పియకుండా మోసం చేయడంతో తిరిగి డబ్బులు చెల్లించాలని వారిని అడగగా ఇందిరా రాదను నన బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేయడంతో శనివారం బాధితురాలు కాజీపేట పోలీస్ స్టేషన్ లో కాసంశెట్టి శ్రీకాంత్ శ్రీలత లపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని అయోధ్యనగర్ జీపీ పరిధిలో నూతన సిసిరోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ జరుకుల అశోక్, వేములపల్లి ప్రకాష్ రావులు ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిధుల నుండి రూ.5 లక్షలు సిసి రోడ్డు నిర్మాణం కొరకై నిధులు మంజూరు చేశారని, మంజూరు చేసిన నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. సిసిరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి, నిధుల మంజూరికి కృషిచేసిన ఎంపీపీ, వైస్ ఎంపీపీకి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బుచ్చయ్య, వార్డ్ నెంబర్ దేవేందర్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా కట్ట వెడల్పు పనులు

చెరువు మట్టితో సరిపెడుతున్న కాంట్రాక్టర్ - కరువైన సంబంధిత అధికారుల పర్యవేక్షణ




నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారంషరీఫ్ దర్గా చెరువు కట్ట వెడల్పు పనులు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నాడు. అన్నారం షరీఫ్ దర్గాకు అనునిత్యం వేలాది మంది భక్తులు వస్తూ ఉంటారు. అయితే దర్గా సమీపంలోని చెరువు కట్ట వెడల్పు తక్కువగా ఉండడంతో వచ్చిపోయే ప్రయాణికులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నుంచి కట్ట వెడల్పు పనుల నిమిత్తం రూ.1 కోటి 50 లక్షలు మంజూరయ్యాయి. 625 మీటర్ల పొడవుతో, 10 మీటర్ల వెడల్పుతో, 6 ఫీట్ల ఎత్తుతో నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇందులో బండ్ వైండింగ్, టో క్రేన్ కాలువ, చుడైన్స్, 60 మీటర్ల ఎత్తుతో దర్గా దగ్గర మెట్ల నిర్మాణం తదితర పనులు నిర్వహించాల్సి ఉంది. కాగా ఈపనులు తొమ్మిది నెలల్లో పూర్తి చేయాల్సి ఉండగా కొద్ది రోజుల క్రితం కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. ప్రస్తుతం చెరువు కట్ట వెడల్పు చేయడంలో భాగంగా పక్కనే ఉన్న చెరువులోని మట్టిని నిర్మాణానికి వాడుతూవాటర్ క్యూరింగ్ నిర్వహించకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంచిమొరం పోయాల్సి ఉండగా, చెరువులోని తెల్లటిమొరం కానీ మట్టిని వాడుతున్నాడని, సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిం దని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పొడి మొరం పోసి వాటర్ తో క్యూరింగ్ చేయాల్సి ఉండగా చెరువులో తడిగా ఉన్న మట్టిని పోసి రోలింగ్ చేయకుండా కాంట్రాక్టర్ చేతులు దులుపుకుంటున్నాడు.చెరువులోని తడి మట్టిని పోయడంతో కట్టముస్ముందు కుంగుతుందని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. చెరువులోని తడి మట్టికాకుండా పొడిమొరం పోసి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటి వరకు రూ.16 లక్షల బిల్లులు చేసి పంపించామని మరో తొమ్మిది నెలల సమయంలో పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు చెప్పారు. నాణ్యతతో పనులు నిర్వహించేలా చూడాలని , అగ్రిమెంట్లో ఉన్న విధంగా పనులు నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్ పైచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మ్యాచర్ ఉన్న మట్టినే పోయిస్తున్నాం : రాజు, ఐబీ డీఈ

చెరువు కట్ట వెడల్పు చేసే క్రమం లో చెరువులో నున్న తడి మట్టి పాయిస్తున్నామని, మ్యాచర్ మట్టి కాబట్టి రేయిలింగ్ అవసరం లేదన్నారు. ఎప్పటి కప్పుడు నాణ్యత విషయంలో పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.

కార్పొరేట్ విద్యాసంస్థల పీఆర్వోలను తరిమికొట్టాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్



నవతెలంగాణ-మట్టెవాడ

అడ్మిషన్ల కోసం వచ్చే శ్రీ చైతన్య ,నారాయణ విద్యాసంస్థల పిఆర్వో లను తరిమికొట్టండని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదాల్ల శరత్ పిలుపుని చ్చారు. వరంగల్ లోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల వారినీ తెలంగాణ నుండి నిషేధించాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను తరిమికొడతాం అన్నా కేసీఆర్ నేడు తెలంగాణలో వారికి రెడ్ కార్పెట్ పరుస్తూ వారికి వత్తాసు పలుకుతూన్నారని , శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వచ్చే పిఆర్ఓ లను విద్యార్థుల తల్లిదండ్రులు తరిమికొట్టాలని అన్నారు. శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలే ప్రధానంగా తెలంగాణ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్నాయనితెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను వేధిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలను తెలంగాణ నుండి నిషేధించాలని డిమాండ్ చేశారు.విద్యాసంస్థల్లో ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కానీ ఒక్క శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలపై కఠిన చర్యలు లేవని అన్నారు.

ఇప్పటికీ వరకు శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థల వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న ఆ కళాశాలల బ్రాంచిలను సీజ్ చేయాలని శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అనుమతి లేకున్నా ఒకచోట అనుమతి ఇంకో చోట తరగతులు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకుండా తనిఖీలు చేయకుండా వారికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ఆయా విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాకేష్, సురేందర్, చందన్, ప్రశాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదవడం జరిగింది. సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన పూర్తి వివరాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ బి రాజేష్ కాజీపేట చౌరస్తాలో పెట్రోలింగ్ చేస్తుండగా మరపాక అభిలాష్, పెండ్యాల కొమురయ్య, గడప బాబులు వారి మోటార్ సైకిల్స్లకు నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలను పట్టుబడ్డారని తెలిపారు. ముగ్గురు వాహనదారులు నెంబర్ప్లేట్ ట్యాంపరింగ్ చేస్తూ, పోలీస్ ఈ చానల్స్ పడకుండా, అవాంఛనీయ సంఘటనల నుండి తప్పించుకోవడానికి ప్రజలను, పోలీసులను మోసం చేస్తున్నారని దరఖాస్తు ఇవ్వగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చెన్నారావుపేట



కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన లక్క మహేష్ (40)అనే వ్యక్తి భార్యతో తరచుగా గొడవ పడేవాడని మూడురోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమ యంలో ఉరి వేసుకున్నాడని తెలిపారు. శనివారం ఉదయం దుర్వాసన వస్తుండడంతో స్థానికులు తలుపులు తెరవగానే మతుడు ఫ్యానుకు వేలాడుతూ కనిపించడంతో వెంటన్టే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

ఎర్ర జెండాతోనే నిరుపేదలకు న్యాయం : సీపీఐ



నవతెలంగాణ-శాయంపేట

ఎర్ర జెండాతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 633లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకొని 66 రోజులు గడచిన సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వామపక్షాల ఆధ్వర్యంలో ఎక్కడైతే భూ పోరాటం జరుగుతుందో అక్కడ నిరుపేదలకు నివేశన స్థలాలు లభిస్తాయని అన్నారు. నిరుపేదలకు న్యాయం జరిగే వరకూ పోరాటం జరుగుతూనే ఉంటుందన్నారు. ఎర్రజెండాబాటలో నడుస్తూ క్రమశిక్షణతో పోరాటాలు చేస్తే తప్పకుండా విజయం సాధిస్తామని ధైర్యాన్ని ఇచ్చారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా తట్టుకొని కలిసి కట్టుగా ముందుకు సాగాలని, న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగేదిలేదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు బత్తిని సదానందం, అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య, క్రాంతికుమార్, రాజేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిల తనయుడు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు గండ్ర గౌతంరెడ్డి ఏర్పాటు చేసిన జిఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని పత్తిపాక, కొప్పుల గ్రామాల సర్పంచులు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పత్తిపాక, కొప్పుల గ్రామాలలో జిఎంఆర్ఎం ట్రస్ట్, విన్ మోటార్స్ ఆధ్వర్యంలో గ్రామ యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించగా, ఆయా గ్రామాలసర్పంచులు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, నాయకులు ఘంటా శ్యాంసుందర్రెడ్డి, చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సామల మధుసూదన్, పసుల ప్రవీణ్, యువకులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రన్ను విజయవంతం చేయాలి

శాయంపేట : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 12న అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 5 గంటలకు నిర్వహించనున్న భూపాలపల్లి రన్ కార్యక్రమంలో వందలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సంపన్నులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం : సీపీఎం



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆహార సబ్సిడీ గ్యాస్ సబ్సిడీ తగ్గించి పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి బాబు అన్నారు. మండల పరిధిలోని లింగగిరిలో గుడిసెలు వేసిన మహిళల పోరాటానికి శనివారం మద్దతు తెలిపారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ పేదోళ్ల పొట్టకొట్టి అదానీ, అంబానీలకు కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎండనక వాననక 24 గంటలు కష్టపడే సామాన్యులు ఇంకా పేదవారిగా మారుతుంటే ఏసీ రూముల్లో ఉంటూ కాలుబయట పెట్టకుండా ఉండే పారిశ్రామికవేత్తలు ఇక పెద్దలుగా మారుతున్నారు. ఈ ప్రభుత్వాలు పేదల కోసం పనిచేస్తున్నాయా ? పెద్దవాళ్ళకు బానిసలు గా పనిచేస్తున్నాయా ? అని ప్రభుత్వాలను విమర్శించాడు. దేశానికి స్వతంత్రం వచ్చి ఇ న్ని సంవత్సరాలైనా పేదవాడి గూడు కోసం జాగలేకపోవడం సిగ్గుచేటని.. ఇక ఉపేక్షించేది లేదని ప్రభుత్వ స్థలాలు ఎక్కడున్నా పేదవారితో గుడిసెలు వేయించి పేదవారికి పట్టాలు చేసేంతవరకు మా పోరాటం ఆగదని పోరాటం చేసే మహిళలకు మా మద్దతు ఎల్లప్పుడు ఉంటుందన్నారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలను చూడాలని వారి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఏ పోరాటం విజయవంతం కావాలన్నా మహిళలే ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నమ్మిండ్ల స్వామి, హనుమకొండ శ్రీధర్, మండల సిపిఎం పార్టీ సభ్యులు మొగులోజు శారద పాల్గొనడం జరిగినది.

మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట




నవతెలంగాణ-కాజీపేట

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. మహిళా దినోత్సవం శుభాకాంక్షలు 62వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ ఆధ్వర్యంలో సోమిడి కమిటీ హాల్ లో డివిజన్ పరిధిలోని పలు శాఖలలో విధులు నిర్వహిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం శనివారం నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూడా చైర్మన్ సుందర్ రాజు హాజరై 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ సభ్యులు సుంచు కృష్ణ, ఆర్టిఏ మెంబర్ కటపుర్ రాజు, రామస్వామి, బస్వ యాదగిరి, సుంచు అశోక్, రఘు, రాజేందర్, సారంగపాణి,దానం, రాజ్ కుమార్, శ్రీనివాస్, మల్లేష్, సుధాకర్, ప్రభాకర్, రాజేష్ సుబ్బు, విజయ్, ఫరన్, మహిళ అధ్యక్షులు చిర్ర విజయ, పాలడుగుల అనిత, కుమ్మరి సరోజ, జయ, కోమల, సరోజ, భాగ్య, రాధ తదితరులు పాల్గొన్నారు.

జనాధికార సమితి ఆధ్వర్యంలో ...

ఎన్జీవోస్ కాలనీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవన్నీ పురస్కరించుకొని శనివారం ఆర్ట్స్ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో జన అధికార సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధ్యప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరిగి పండ్ల నరహరి పాల్గొని పలు రంగాల్లో రాణిస్తున్న మహిళలను ప్రోత్సాహిస్తూ సన్మానించడం జరిగింది. రచనా రంగంలో తనదైన శైలిలో సమాజాన్ని తన రచనల ద్వారా చైతన్యపరుస్తున్న హన్మకొండ జిల్లా పెద్దమ్మగడ్డ ప్రాంతానికి చెందిన హన్మకొండ అంజలిని మధ్యప్రదేశ్ కలెక్టర్ ఆలయ ఫౌండేషన్ ప్రతినిధి పరికిపండ్ల నరహరి చేత సత్కరించడం జరిగినది హనుమకొండ జిల్లా కలెక్టర్ సిద్ధపట్నాయక్ మాట్లాడుతూ మహిళలు అవకాశలను సృష్టించుకొని అన్ని రంగాల్లో ముందు ఉండాలని కలెక్టర్ గారు సందేశమిచ్చారు ఈ కార్యక్రమంలో డా లయన్ పద్మజాదేవి గారు, పొట్లపల్లి శ్రీనివాస్ గారు, పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ఈరోజు పదోవ డివిజన్లో పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ ఆదేశాల వరకు ఈరోజు 10వ డివిజన్లోని ఆశా వర్కర్లకు ఆర్పీలకు మహిళా గ్రూప్ డ్వాక్రా మరియు అంగన్వాడీ టీచర్లకు మరియు వర్కర్లు అందరికీ ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మహమూద్ ఖలీల్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు వై నాలా హైమావతి వలస ప్రమీల శ్యామల, సుధాకర్, కాజా రామకష్ణ, హరికష్ణ రాము అనిల్ రాజు రజియా సుజాత యాసీన్ డివిజన్ మహిళలు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలను నిషేధించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల ప్రసన్నకుమార్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులను వేధిస్తూ విద్యార్థులను మానసిక ఇబ్బందుల గురి చేస్తూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్య సంస్థ నిషేధించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వేల్పుల ప్రసన్న కుమార్ అన్నారు. శనివారం జిల్లాలోని నయీమ్నగర్ సెంటర్లో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీచైతన్య నారాయణ విద్యాసంస్థలు రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని శ్రీ చైతన్య నారాయణ కళాశాలలో అనుమతులు లేకుండా అడ్మిషన్ల కోసం నిబంధన విరుద్ధంగా ఎక్కడో వస్తున్న ర్యాంకులను ఇక్కడ ప్రచారం చేస్తూ అడ్మిషన్ నిర్వహిస్తూ విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులను వేధిస్తూ విద్యార్థుల మానసిక ఇబ్బంది చేస్తూ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న శ్రీ చైతన్య నారాయణ కళాశాలలో ప్రతీయేటా పదుల సంఖ్యలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయిన ప్పటికీ కళాశాలలపై ఎలాంటి చర్యలు లేవన్నారు ఆ కళాశాల బ్రాంచ్ ను సీజ్ చేయాలని అనుమతి లేకుండా తరగతులు నిర్వహిస్తున్న అధికారులు పట్టించుకోకుండా తనిఖీలు చేయకుండా వారికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని శ్రీ చైతన్య, నారాయణ కళాశాల ప్రభుత్వ గుర్తింపు వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లాసహాయకార్యదర్శి కసరబోయిన రవితేజ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నందనం ఎఫ్ఎస్సీఎస్ మార్టు సూచిక బెలూన్ ప్రారంభం

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఎఫ్ఎస్సి ఎస్ మార్ట్ సోమవారం ప్రారంభోత్సవం ఉన్న సందర్భంగా సూచిక బెలూన్ ను సంఘం అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఉపాధ్యక్షులు తక్కలపల్లి చందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు శంకర్ రెడ్డి, సర్పంచ్ జన్నుకుమారస్వామి, ఉప సర్పంచ్ సతీష్, వడిచర్ల శ్రీనివాస్, కంకర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



లీకేజీలు ఇలా... త్రాగునీరు చేరేదేలా



నవతెలంగాణ-శాయంపేట

పై ఫోటోను చూస్తే వరద నీరు, మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుందని అనుకుంటే పొరపడినట్లే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి శుద్ధమైన జలాలు అందించేందుకు రూపొందించిన మిషన్ భగీరథ పథకంలో ఏర్పాటుచేసిన పైపులైన్లు లీకేజీఅయి త్రాగునీరిలా రోడ్డుపై ప్రవహించడం శనివారం 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. ఈ దృశ్యాన్ని చూస్తే పైపులైను లీకేజీఏర్పడి ఇలా రోడ్డుపై నీరు ప్రవహిస్తుండడంతో, ప్రజలకు తాగునీరు ఎలా చేరుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేసవిని దృష్టిలోపెట్టుకొని అధికారులు భగీరథ పైప్లైన్ లీకేజీలను అరికట్టి తాగునీరందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సామాజిక న్యాయంకోసం హైదరాబాద్ మహాధర్నా

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



బిజెపి పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై పెరిగిన దాడులను నిరసిస్తూ రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మార్చి 14 ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ దానికి సంబంధించిన కరపత్రాలను శనివారం రాంనాగర్లోని సుందరయ్య భవన్లో కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఆరెస్సెస్ కనుసన్నల్లో గత తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న బీజేపీ పరిపాలన దళితులపై, మహిళపై, మైనార్టీ లపై, రెట్టింపుస్తాయిలో దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం రిజర్వేషన్లు పూర్తిగా రద్దు చేయడానికి ప్లాన్ ప్రకారం బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. కావున దళితులు, పేదలు మనవతవాదులు, మహాధర్నాకు తరలిరావాలని కోరారు. అదేవిధంగా ఈ మహాధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి గుమ్మడ రాజు రాములు, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి చుక్కయ్య, గిరిజన సంగము జిల్లా కార్యదర్శి వంకుడొతు వీరన్న, రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమరస్వామి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి మాదాసి సురేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దూడపాక రాజేందర్, అర్షం రాంభి, శంకర్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

దైవానుగ్రహం ఉంటేనే అన్ని రంగాల్లో రాణిస్తారు

నవతెలంగాణ-ఆత్మకూర్



దేవాలయాలను అభివద్ధి చేసుకుంటేనే ఆగ్రామంలో ప్రజలందరూ పాడిపంటలు సుఖసంతోషాలతో అన్నిరంగాల్లో రాణిస్తారని సర్పంచ్ కంచ రవికుమార్, రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం నాయకులు బొమ్మగాని భాగ్యరవిగౌడ్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలం చౌళ్లపల్లిలోసర్పంచ్ కంచ రవి కుమార్,ఉపసర్పంచ్ పూజారి స్వప్న రాజ్ కుమార్, ఆలయ కమిటీ బృందం ఆధ్వర్యంలో నూతనముగా నిమించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితులు ఆరుట్ల కేశవా మూర్తి పర్యవేక్షణలో పండితుల బృందం వేదమంత్రోశ్చరణతో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాప మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం నాయకులు బొమ్మగాని బాగ్యా రవి గౌడ్ దేవాలయానికి రూ.1,10,116 లు విరాళంగా అందచేశారు. అ వేద పండితులు ఆరుట్ల కేశవా మూర్తిని ఆలయ కమిటీ బందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వప్న రాజ్ కుమార్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదికను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-కాజీపేట

హనుమకొండ అంబేద్కర్ భవన్లో పలు శాఖల అధికారులతో నిర్వహిస్తున్న సమావేశంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కాజీపేట జంక్షన్ ప్రతాప రుద్ర ఆటో యూనియన్ అధ్యక్షులు గడ్డం నరహరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16న గురువారం ఉదయం పదిగంటలకు హనుమకొండ అంబేద్కర్ భవన్లో జరుగు సమావేశంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ రంగనాథ్, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ ప్రావీణ్య, జిల్లా ఆర్టీవో, ట్రాఫిక్ ఏసిపి, ఆర్టిఓ పలు శాఖల అధికారులు పాల్గొంటారని, ఆటో కార్మికుల సమస్యలు తెలియజేసి సమస్యల పరిష్కారం కొరకు వేదిక ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూనియన్ల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలు తెలియజేయాలన్నారు. రాపిడో, ఓలా, డ్రైవింగ్ లైసెన్స్, రెన్యువల్, పార్కింగ్ స్థలాల ఏర్పాటు కొరకు చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి శంకర్ నాయక్, సభ్యులు స్వామి నజీరుద్దీన్ రవి సమ్మయ్య సుధాకర్ పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన ఎర్రగట్టు వెంకన్న జాతర

దర్శించుకున్న ఎమ్మెల్యే ఆరూరి రమేష్



నవతెలంగాణ-హసన్పర్తి

మండలంలోని కిట్స్ క్రాసురోడ్డు ఎర్రగట్టు వెంకన్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అలివేలు మంగమ్మపద్మావతి సమేత శ్రీనివాసుడిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ కార్యనిర్వాహణాధికారి పి.కిషన్రావు, ఆలయ చైర్మెన్ చింతల లక్ష్మణ్యాదవ్తోపాటు ధర్మకర్తలు, ఆలయ పూజారులు ఆరుట్ల శ్రీధరాచార్యులు, వేదాంతం పార్థసారధాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరంఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యేకు తీర్థప్రసా దాలు అందజేశారు. అనంతరం ఆలయ ఆవరణలో కళ్యాణ మండపంలో విశ్వక్ సేనా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మె ల్యే ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన వెంట కార్పొరేటర్ జక్కుల రజితవెంకటేశ్వర్లు యాదవ్, విశ్వక్సేనా సేవా సమితి ప్రతినిధులు శీలం పృథ్వీరాజు, పావుశెట్టి వెంకటేషం, సట్యూరి సంతోష్కుమార్, కందుకూరి క్రిష్ణమూర్తి, మూల నరేందర్, నరోత్తంరెడ్డి, ఆలయచైర్మన్ చింతల లక్ష్మణ్యాదవ్, ధర్మకర్తలు ఆరెపల్లి సృజనశ్రావణ్, బూర శ్రీనివాస్, కంచర్ల త్యాగరాజు, దేశిని భరత్, కాల్వ శ్రీనివాస్, మద్ది శ్రీనివాస్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, వల్లాల శ్రీకాంత్గౌడ్, చంటి,అనిల్యాదవ్,కందుకూరి సాయిచందు, అన్నమాచార్య, తదితరులున్నారు.

స్వామివారిని దర్శించుకున్న ఐపీఎస్ రూపేష్

ఎర్రగట్టు వెంకన్న జాతర శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా హసన్పర్తి వాస్తవ్యుడు ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ దంపతులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గుట్టపైకి ఎక్కి అఖండ జ్యోతికి చమురు పోసి జాతర పరిసరాలను పరిశీలించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







త్రాగు నీటి కోసం ఖాళీ బిందెలతో ఆందోళన

నవతెలంగాణ- దంతాలపల్లి



తాగునీటి కష్టాలు తీర్చాలని మహిళలు శనివారం మండలంలోని గొప్యతండ,ఎస్టీ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వారం రోజుల నుంచి ఎస్టీ కాలనీ వాడల్లో త్రాగునీటి బోర్ మోటర్ కాలు పోయి నీరు అందడం లేదని, మిషన్ భగీరథ నీరు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు, సర్పంచ్ తక్షణమే తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

రోడ్డు నియమాలు తప్పనిసరి : ఎస్సై రాణా ప్రతాప్

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రతి వాహనా దారుడు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రాణా ప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వాహనాల తనిఖీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు సరైన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలన్నారు. నియమ నిబంధనలు అతిక్రమిస్తే ఎవరినైనా సహించేది లేదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించి శాంతి భద్రత విషయంలో మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు.



ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియపరచి చైతన్య పరచడమే లక్ష్యంగా సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మార్చి 17న నిర్వహిస్తున్న జాతను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరన్న పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం మీద దాడి జరుగుతుందని అన్నారు. దేశ సంపదలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతుందని అన్నారు, సామాజిక న్యాయానికి బిజెపి సహకరిస్తా లేదన్నారు. కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడిగంటి మోహన్, మండల కార్యదర్శి బండి శ్రీనివాస్, సిఐటియు మండల బాధ్యులు వెంకన్న, ఏ నాగరాజు, దైద వెంకన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ వెల్ఫేర్ బోర్డు కోసం దశలవారి పోరాటాలు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఐదు లక్షల మంది హమాలీ కార్మికుల రక్షణకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని దశలవారీగా పోరాటాలు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శనివారం సిఐటియు కార్యాలయంలో కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వాల ఖజానాలు నింపే కార్మికుల సంక్షేమం కోసం పాలకులు ఎలాంటి సంక్షేమ చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల వలన సాధించుకున్న హక్కులు హరించబడతాయని, కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తాయని, చట్టబద్ధ సమ్మె హక్కులు, పనిగంటలు ప్రమాదంలోకి నెట్టి వేయబడతాయని తెలిపారు. హమాలీ కార్మికులకు పని భద్రత, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై ఈనెల 15 నుండి 25 వరకు దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తామని, హమాలీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం హమాలి వర్కర్స్



యూనియన్ జిల్లా కమిటీని 25 మందితో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రేఖం శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా బత్తుల వెంకన్న, వెన్ను మోహన్ ప్రధాన కార్యదర్శిగా కుమ్మరికుంట్ల నాగన్న, సహాయ కార్యదర్శులుగా తోట శ్రీనివాస్, నట్టు సత్యం, తోట యాకయ్య కోశాధికారిగా పోతుగంటి మల్లయ్యలు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు ప్రసంగించారు. వివిధ మండలాల హమాలి కార్మికులు పాల్గొన్నారు.



బండి సంజయ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నిరసన

నవతెలంగాణ-మహబూబాబాద్

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మాట్లాడిన అసభ్యకర వ్యాఖ్యలకు నిరసనగా శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మహిళలు బండి సంజయ్ చిత్ర పటానికి చెప్పు దెబ్బలు కొట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ మార్నేని వెంకన్న , చిట్యాల జనార్ధన్ , గోగుల రాజు , మార్నేని శ్రీదేవిరఘు , బోనగిరి గంగాధర్ అంబాల జ్యోత్స్న శివ , డౌలగర్ శంకర్ , జన్ను మహేందర్ , శంకర్ మెస్త్రి, మంగళంపెల్లి రాజ్ కుమార్, కొండ బిక్షం, వీరేందర్, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

వివోఏల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ఐ కె పి లో పొదుపు సంఘాల అభివద్ధి కొరకు పని చేస్తున్న 18500 మంది వివోఏల కు 26 వేల రూపాయల గౌరవ వేతనం చెల్లించాలని వివోఏల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో శనివారం జరిగిన తెలంగాణ ఐ కె పి వివోఏల సంఘం (సిఐటియు) మండల కమిటీ సమావేశం లో పాల్గొని మాట్లాడారు.గత 20 సంవత్సరాల నుండి నిరంతరం కష్టపడి పని చేస్తున్న వివోఏల కు ఉద్యోగ భద్రత కల్పించి, ఆరోగ్య భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.అర్హులైన వారికి ప్రమోషన్ లు కల్పించాలని,విధి నిర్వహణ లో మరణించిన వివోఏల కు పది లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తదితర డిమాండ్ లతో ఈ నెల 16,17,18 తేదీలలో జరగనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పట్టణం లో ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం మండల అధ్యక్ష్య,కార్యదర్శులు బొల్ల ఉమా, వినోద, జిల్లా నాయకులు సిహెచ్. మౌనిక,



టి.రమా,రజిని, ఉమా,చంద్ర కళ,స్వప్న,సురేష్, సైదులు, శ్రీను,మంగ్యి,విజయ్ కుమార్, లక్ష్మీమాలతీ,సిఐటియు మండల కన్వీనర్ శ్రీనివాస్ ఉన్నారు.



నూతన వధూవరూలను ఆశ్వీర్వదించిన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-గార్ల

స్థానిక కష్ణతార పంక్షన్ హల్ లో శనివారం జరిగిన మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ కుమారుడు వివాహానికి పలువురు ప్రముఖులు హజరై నూతన వధూ వరులైన మాళోత్ పవన్ తేజ్-మంజులను ఆశ్వీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన వధూవరులను ఆశ్వీర్వదించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య,జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ,ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్,సర్పంచ్ లు,ఎంపిటీసి లు అజ్మీర బన్సీలాల్, శీలంశెట్టి రమేష్, ధనియాకుల రాజకుమారి, పి.సుజాత, మన్నెపల్లి సుగుణాదేవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి,నియోజకవర్గ ,మండల నాయకులు గుగులోత్ కిషన్, ధనియాకుల రామారావు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకష్ణ, గుండా వెంకటరెడ్డి,జి.శ్రీను, వి. కష్ణ రెడ్డి,ఖదీర్,పాషా,రాజశేఖర్,పలువురు ప్రముఖులు తదితరులు ఉన్నారు.



గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

సర్పంచి చింతకుంట్ల యాకన్న

నవతెలంగాణ నెల్లికుదురు

బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పరచడమే తన లక్ష్యమని ఆ గ్రామ సర్పంచ్ చింతకుంట్ల యాకన్న తెలిపారు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని అన్ని రంగాలుగా తీర్చిదిద్ది అభివృద్ధి పరచడమే లక్ష్యం కోసం గ్రామపంచాయతీ పని చేస్తుందని అన్నారు ఆర్ అండ్ బి రోడ్డు నుండి జిల్లెల్ల యాకాంతం ఇంటి వరకు మరియు ఆర్ అండ్ బి రోడ్డు నుండి నలమాస రామచంద్రు ఇంటి వరకు ఐదు లక్షలతో అభివద్ధి పనులను ప్రారంభించామని అన్నారు గ్రామానికి సంబంధించిన మౌలిక వసతులు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో గ్రామాన్ని రంగాలు అభివద్ధి పరుస్తున్నామని అన్నారు మాకు మా గ్రామానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్ని రంగాలుగా అభివద్ధికి సహకరించినందుకు కతజ్ఞతలు ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతకుంట్ల సరిత యాకన్న కారం ప్రశాంత్ బొల్లు మురళి పిడుగు మంజుల యాకన్న పిఎసిఎస్ డైరెక్టర్ జిల్లా సోమయ్య సతీష్ తో పాటు కొంత మంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుకు భరోసా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు భరోసాగా ఉంటుందని మహబూబాద్ నియోజకవర్గం నాయకుడు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శనివారం కేసముద్రం మండలంలో టిపిసిసి ఆదేశాల మేరకు హాత్ సే హాత్.జోడోయాత్ర మహమూద్ పట్నం లోని భూక్యారం తండా జిపి, తిమ్మంపేట జిపి, తౌర్య తండా జిపి జిల్లాలోని అన్ని తండాలలో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మహబుబబాద్ జిల్లా అధ్యక్షులు భరత చందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు దాటిన వారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ,అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ భతి ఇస్తానని చెప్పి, 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా చెప్పి కూడా ఇవ్వకుండా మోసం చేసిన విషయాలను, పోడు భూములకు పట్టాలి ఇస్తానని చెప్పి ఇవ్వకుండా అటవీ అధికారులతో గిరిజనులపై దాడులు చేయించింది, ఈ జిల్లాలో గిరిజన రైతులు మిర్చి పంట వేసి పెట్టుబడి ఎల్లక ఆర్థికంగా నష్టపోయి పురుగుల మందు తాగి ఈ జిల్లాలో 29 మంది రైతులు మరణిస్తే ఈనాటికి ఆ కుటుంబాలను పరామర్శించిన దిక్కులేదు ప్రభుత్వం వారికి సహాయం చేసింది కూడా ఏమీ లేదు. గిరిజన ప్రజాప్రతినిధులు ఉండి కూడా వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రాబోయే రోజులలో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు రుణమాఫీని చేస్తుందని, రైతుబంధు ఎకరాకు 15000 రూపాయలు ఇస్తుందని, భూమిలేని



నిరుపేదలకు ఉపాధి హామీ కార్డు ఉన్నట్లయితే 15వేల రూపాయలు ఇచ్చే విధంగా, ఇందిరా భరోసా కింద అర్హులైన వారందరికీ ఇండ్లు కట్టుకోవడం కోసం అర్హులకు ఒకరికి 5 లక్షల రూపాయల చొప్పున ఇస్తుందని, రైతులు పండించిన పంటలను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తుందని , రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే అటవీ భూములను సాగు చేసుకున్న వారందరికీ హక్కు పత్రాలు ఇచ్చి బ్యాంకు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాం, ఈ కార్యక్రమంలో టి పి సి.సి సభ్యులు దసురు నాయక్, కేసముద్రం మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి , మిట్టగడుపుల యాకూబ్, గుగులోత్.రాము, వాంకుడోత్ బాబూలాల్, జాటోత్ సుందర్, భూక్య వెంకన్న, జాటోత్ సంతోష్, నునావత్ సురేష్, ఎక్స్ ఎంపీటీసీ ముంజాల శ్రీనివాస్, సిలివేరు లింగయ్య, బత్తుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివరామగిరి ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ - కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శివరామగిరి ఆల యం బొడ్రాయి వార్షికోత్సవ సందర్భంగా హెూమం పూజ లు నిర్వహించారు. మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ఓమం , హెూమ గుండాలలో హెూమా లు నిర్వహించడం జరిగింది. సాయంత్రం శివరామ గిరి క్షేత్రంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా గ్రామంలోని మహిళలందరి సమక్షంలో కళ్యాణం జరిపించారు. శివరామగిరి క్షేత్రంలో కళ్యాణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రైల్వే సీఐ బుర్ర సురేష్ గౌడ్- మౌనిక దంపతులు హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామ ఇన్చార్జ్ సర్పంచ్ ఎలబోయిన సారయ్య అరిగే విజేందర్, బండారు వెంకన్న, మంచాల శంకర్, శాగంటి శ్రీనివాస్, సుదగాని విజెందర్, ఏటు రోజు బ్రహ్మచారి,మంచాల కుమార్ ,కంకల కుమార్, దేవయ్య,బీరయ్య ,శ్రీ నివాస్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కోట్యా నాయక్ తండాలో సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-గార్ల

గిరిజన తండాలను అన్ని రంగాలలో అభివద్ధి చేసేందుకు సియం కేసీఆర్ ప్రత్యేక గ్రామ పంచాయతీ లుగా ఏర్పాటు చేసి అభివద్ధి చేస్తున్నారని సర్పంచ్ బానోత్ శ్రీను అన్నారు. మండల పరిధిలోని కోట్యానాయక్ తండాలో ఎన్ ఆర్ ఈజిఎస్ నిధులు 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్లు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడారు.దేశాభివద్ధికి పట్టుకొమ్మలైన గ్రామాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కషి చేస్తుందని అన్నారు. సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు కు కషి చేసిన ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా కు కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి మన్నె పల్లి సుగుణాదేవి,పంచాయితీ కార్యద్శి బి.వెంకటేష్,బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,నాయకులు మీగడ శ్రీనివాస్, నూనావత్ నరసింహ,మాజీ సర్పంచ్ గుగులోత్ కిషన్, గ్రామపెద్దలు, యువత తదితరులు ఉన్నారు.

గుడుంబా తయారుచేసినా, అమ్మిన వారిపై చట్టమైన చర్యలు

- ఎక్సైజ్ ఎస్సై రజిత రెడ్డి

నవతెలంగాణ-నెల్లికుదురు

గుడుంబా తయారుచేసిన వారిపైన అమ్మిన వారి పైన చట్టమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్సై రజిత హెచ్చరించారు మండలంలోని వావిలాల మరియు రాజ్య తండా గ్రామ పంచాయతీలో సోదరులు చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రాజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలో ఇద్దరిపై వాంకుడోత్ బుజ్జి వాంకుడోత్ వెంకన్న లను అరెస్టు చేసినట్లు తెలిపారు 400 లీటర్ల బెల్లం పానకను చేసి 22 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామని 45 కేజీల 40 15 కేజీల పట్టికను పట్టుకుందామన్నారు అంతేకాకుండా వావిలాల గ్రామంలో ముగ్గురిపై కేసు నమోదు చేసి 15 లీటర్ల నాడు సారాను స్వాధీనపరుచుకున్నామని తెలిపారు నిబంధనలకు విరుద్ధంగా అధిక్రమించిన వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని అంతేకాకుండా గుడుంబా గ్రామాలలో తండాలలో ఎక్కడైనా ఎవరైనా తయారుచేసిన మరియు అమ్మిన వారి పైన వీరికి సహకరించిన వ్యక్తుల పైన కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు నలబలం పట్టిక అలాంటి



వ్యాపారం చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామని తెలిపారు నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి పైన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలు కానిస్టేబుల్ వీరస్వామి వెంకన్న రాజు హరిబాబు తదితరులు పాల్గొన్నారు

అక్షయ్ కుటుంబానికి మురళి నాయక్ పరామర్శ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ముదు సుల అక్షయ్ (30) అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నియో జకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అక్షయ్ కుమార్ కు ముగ్గురు సంతానం అక్షయ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనుకుల రాంబాబు, గుండు గోపాల్, ఎన్నమాల మహేందర్, చిట్ల సంపత్ పాల్గొన్నారు.

ఈ నెల 13న తొర్రుర్ ప్రజావాణికి కలెక్టర్ రాక

నవతెలంగాణ-తొర్రూరు

ఈ నెల 13వ తేదీన తొర్రుర్ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి లో పాల్గొని విజ్ఞప్తులను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం తొర్రుర్ ఆర్డీఓ కార్యాలయంలో ఉ. 10.30 గం నుండి 12.30 వరకు నిర్వహించే ప్రజావాణిలో పాల్గొంటునబస్త తొర్రుర్ డివిజన్ పరిధిలోని అధికారులు తప్పని సరిగా పాల్గొనాలని ఆదేశించారు. కావున తొర్రుర్ డివిజన్ లోని మండలాల ప్రజలు తమ దరఖాస్తులను అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోయగూడెం సర్పంచ్ బహిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం



మండలం కోయగూడెం సర్పంచ్ పూసం మణెమ్మ, ఆమె భర్త పూసం రమేష్ లు బూర్జువ పార్టీలతో షరీకై పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసినందున వారిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీక్రిష్ణ ప్రకటించారు. శనివారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మురళీక్రిష్ణ మాట్లాడుతూ...పాలక పార్టీల ప్రలోభాలకు లొంగకుండా కోయగూడెం పంచాయతీ ప్రజలు పార్టీ అభ్యర్థిని పంచాయతీ సర్పంచిగా గెలిపిస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ముచేసి వీరు స్వార్థం కోసం ప్రజా ద్రోహానికి పాల్పడ్డారని విమర్శించారు. మాజీ యంపీ.పొంగులేటి శ్రీనివాసరెడ్డి వద్ద డబ్బులు తీసుకొని ఈ నెల 4వ తేదీన బయ్యారంలో ఆయన క్యాంపు కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో భార్యా భర్తలిద్దరూ పాల్గొన్నారని అన్నారు. రమేష్, మణెమ్మ లాంటి స్వార్థ పరులకు, అవకాశ వాదులకు తమ పార్టీలో స్థానం లేదని, వారిద్దరినీ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇక నుండి వారిద్దరికీ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని, ఈ విషయాన్ని ప్రజలు పార్టీ శ్రేణులు, విప్లవాభి మానులు గమనించాలని అన్నారు. ఇలాంటి స్వార్థ పరులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏజన్సీ మండల కార్యదర్శి సనప పొమ్మయ్య పార్టీ మండల నాయకులు పూనెం లింగయ్య, బానోత్ నర్సింహా, తాగరు కొమరయ్య, గ్రామ నాయకులు ధనసరి భద్రయ్య జవ్వాజి పెద్ద బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జెవివి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి
- ఉత్సాహభరితంగా ఆడి పాడిన మహిళా మణులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు అనే రంగాల్లో రాణించాలి అని నెట్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి అన్నారు శనివారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమతా కన్వీనర్ ఎర్రం రెడ్డి ఉమాదేవి అధ్యక్షతన స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కొత్త లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఉద్యమాల ద్వారా అనేక హక్కులు సాధించుకున్నప్పటికీ, సమాజంలో ఇంకా పురుషాధిత్యము నడుస్తున్నదని, పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఇప్పటికీ వాయిదా వేయబడి ఉన్నదని, మహిళలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నప్పటికీ ప్రజా ప్రాతినిధ్యంలో వెనుకబడి ఉన్నారన్నారు. కావున సాధించాల్సిన హక్కుల కోసం శాస్త్రీయ సమాజం కోసంమహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. విశిష్ట అతిది ఎలక్ట్రిసిటీ డి ఈ సునీత మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, చైతన్యవంతులు. కావాలన్నారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ పి రూపా దేవి మాట్లాడుతూ, స్త్రీలు నైపుణ్యాలు పెంచుకొని ఉత్పత్తిలో భాగం కావాలన్నారు.తద్వారా దేశం ఆర్థికంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న అభ్యర్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త వేమిశెట్టి కిషోర్ సహకారంతో అతిథులచే బహుమతులు అందజేశారు.



అనంతరం ఇటీవల రిటైర్డ్ అయి మహబూబాబాద్ వచ్చిన సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డిని జెవివి బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజిల్లాఅధ్యక్ష కార్యదర్శులు తడక మల్ల బ్రహ్మం, లింగంపల్లి దయానంద్, కోశాధికారి సాహితీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మైస నాగయ్య,ప్రతాపని మంగ పతిరావు, ఉపాధ్యక్షులు లలిత,వాణి, మహబూబాబాద్ మండల అధ్యక్షులు బండి రజత నరేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి,తేలుకుంట్ల సునీత,కురవి మండల కార్యదర్శి రాధారపు సునీత, సమతా కన్వీనర్ ఇమ్మడి సునీత, జంపాల యాకయ్య, ఆగుర్తి సురేష్, ప్రముఖ గాయకులు వేముల అయోధ్య రామయ్య రాచకొండ చంద్రశేఖర్, భవాని తదితరులు పాల్గొన్నారు.

కాఫీ క్లబ్ వాకర్స్ ఆధ్వర్యంలో

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో



కాఫీ క్లబ్ వాకర్స్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన మహిళ వాకర్స్ సభ్యులు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ డిఈ సునీత,డాక్టర్ సూర్యకుమారి ప్రముఖ వ్యాపారవేత్త వసంత గృహిణి శారదలను శాలువా, బొకేతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళ అభ్యున్నతే దేశానికి అభ్యున్నతి అని సమాజానికి వెన్నెముకలా సేవలందించే మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించినప్పుడే దేశం పురోగతి చెందుతుందని అన్నారు. మహిళలు ఇంకా భద్రంగా ఉండాలని, అఘాయిత్యాలు జరగకుండా ప్రతి పురుషుడు నైతిక బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు చోడవరపు సుధాకర్, వెంకట్రాం నరసయ్య, పర్కాల రవీందర్, డాక్టర్ వీరన్న, చిధిరాల శరత్, వంగ రామన్న, ఆకుల రాజు, కొల్లూరు రవి, ఆరిఫ్, దాసరి ప్రసాద్, రమేష్, ఎర్రోజు శేఖర్ పాల్గొన్నారు.

శ్రద్ధగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి : బిషప్





నవతెలంగాణ-కాజీపేట

ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడుముల బాల అన్నారు. కాజీపేట మండలం ఫాతిమానగర్‌లోని బిషప్ బేరేట హైస్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిషప్ ఉడుముల బాల, పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ జయప్రతాప్ రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో క్రైస్తవ సంస్థలు విద్యను అందిస్తున్నాయని ప్రతిఒక్కరికి మెరుగైన విద్యను అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి లక్ష్యసాధన దిశగాముందుకు వెళ్లాలన్నారు. అనంతరం యూకేజీ, పదవ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని చింత నెక్కొండలో విజ్ఞాన భారతి విద్యాలయంలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 30మంది విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థులు తమ జీవితంలో కొందరు ఉపాధ్యాయులను రోల్ మోడల్ గా అనుసరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా డీఈవోగా కుడికాల ప్రశస్తి, ఎంఈఓ గా గాయత్రి, కరస్పాండెంట్‌గా సందీప్, హెచ్‌ఎంగా మణికంఠ, పీఈటీలుగా సాయిచందు, చరణ్, కార్తీక్, ఉపాధ్యాయులుగా నికిత, రశ్మిత, కార్తీక్, తదితరులు పాత్రలు ధరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షపతి, పద్మావతి, సంపత్, అంజధ్ పాషా, మౌనిక, సరిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : విద్యార్థుల ఉన్నతికి పాటుపడేవారు నిజమైన ఉపాధ్యాయులని జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్ అన్నారు. మండలంలోని మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎర్ర రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చిర్ర సుమలత విజయ్‌కుమార్‌ను సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీ ఓ రామక్రిష్ణ, ఎంపీటీసీ ఆకుల ఇంద్రయ్య, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్‌రావు, విజయపాల్‌రెడ్డి, రమాదేవి, మధు సూదన్, ముకుందరెడ్డి, స్వరూప, బండి రజనీకుమార్, బి.కుమార్, సంధ్యశ్రీ, విజయలక్ష్మీ, రంజిత్‌కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సమైక్యతకు నిదర్శనంగా కాజీపేట ఫాతిమా ఫీస్ట్

ప్రతీ సంవత్సరం మార్చి నెలలో మూడు రోజుల ఉత్సవం

ప్రత్యేక ప్రార్థనలకు హాజరుకానున్న వేలాది మంది క్రైస్తవులు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలోని ఫాతిమా మాత కేథిడ్రల్ లో మార్చి నెలలో నిర్వహించే ఫాతిమా ఫిస్ట్ క్రైస్తవులతోపాటు ఇతర కులస్తులు సందర్శించడంతో సమైక్యతకు నిదర్శనంగా నిలుస్తుంది. ప్రతి సంవత్సరం మూడురోజుల పాటు నిర్వహించే ఈ మహోత్సవం ఫాతిమా మాత తిరునాళ్ల ఉత్సవంగా నామకరణం చేసి మూడు రోజుల పాటు నిర్వహించడానికి పూర్తి ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో కాజీపేట ఫాతిమా ఫిస్ట్ కు ప్రత్యేకత సంతరించుకుంది. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. జిల్లాలోని ఉత్తర దక్షిణ భారత లను కలుపుతూ ప్రత్యేకత చాటుకున్న కాజీపేట జంక్షన్‌కు ఆనుకొని ఉన్న ఫాతిమా నగర్ లో గల ఫాతిమా మాత కేత్రడల్ చర్చిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఫాతిమా మాత తిరునాళ్ల ఉత్సవం కోసం ప్రతీఒక్కరు ఎదురు చూస్తూ ఉండడం ఆనవాయితీగా వస్తుంది. ప్రజలు కోరుకున్న కోర్కెలు తీర్చుతూ అవరోధాలను దూరం చేస్తూ ఈ స్థలం చరిత్ర సష్టించింది. క్రీస్తుశకం 1949లో నాటి హైదరాబాద్ మెనీగ్నోర్ అల్ఫోన్సా బెరట జిల్లాలో మెత్రసనన్ని ఏర్పాటు చేసేందుకు 71 ఎకరాలు కొనుగోలు చేసి నిర్మాణం చేపట్టేందుకు



ప్రభుత్వం అనుమతి కోరగా అనేక ఆటంకాలు ఎదురయ్యాయి. దీంతో బెరాట పోర్చుగీస్ దేశం నుంచి ఫాతిమామాత స్వరూపాన్ని హైదరాబాదుకు 1950 మే 13, 14 తేదీల్లో తీసుకువచ్చి ఈ స్థలం కొనుగోలు మెత్రసన భవన నిర్మాణానికి ఏర్పడిన అవరోధాలను ఆటంకాలను దూరం చేసేందుకు స్వరూపం వద్ద విజ్ఞాపన చేయగా సమస్యలన్నీ దూరమై మెత్రసనం నిర్మించబడింది. దీంతో 1951 లో జనవరి 4న పీఠాధిపతులు నిలయానికి శంకుస్థాపన చేయగలిగారు. అందుకు కృతజ్ఞతగా బిషబ్ బెరేట అనుమతితో బ్రదర్ సాల నగరంలోని ఈ ప్రాంతానికి ఫాతిమా నగర్‌గా నామకరణం చేశారు. నాటి నుంచినేటి వరకు కాజీపేటలోని ఈ ప్రాంతానికి ఫాతిమా నగర్ గా కొనియాడుతున్నారు. ఫాతిమా మాత పేరుమీద ఏర్పాటు చేయబడ్డ చర్చి నిర్మాణం కోసం ములుగు ప్రాంతం నుంచి ప్రత్యేక రాతిని తెప్పించి ఐదున్నర సంవత్సరాలు నిర్విరామంగా కషిచేసి ఫాతిమా నగర్ లో అపూర్వ చారిత్రాత్మక కట్టడాలను నిర్మించారు.

1962 మార్చ్ 13న క్రేథిడ్రల్ దేవాలయాన్ని బిషబ్ బేరట ఆశీర్వాదంతో నాటి నుంచి ఫాతిమామాత ఉత్సవాలను మే 12,13,14 తేదీల్లో నిర్వహించే వారు రాను రాను ప్రస్తుతం గత కొద్ది సంవత్సరాల నుంచి మార్చ్ 11,12,13 తేదీలో నిర్వహిస్తున్నారు. 2020 సంవత్సరానికి గాను ఫాతిమా మాత తిరునాళ్ల మహొూత్సవం నిర్వహించేందుకు వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల ప్రతిపాదన సిద్ధం చేసి ప్రతి సంవత్సరం లాగే అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించనున్నారు. కోరిన కోర్కెలు తీర్చే ఫాతిమా మాతగా పేరుపొందిన ఫాతిమా మాత ఉత్సవాలకు ప్రజల అధిక సంఖ్యలో విచ్చేసి తలనీలాలు సమర్పిస్తారు. ఫాతిమా మాత విగ్రహం ఎదుట క్యాండిల్ వెలిగించి కోరికలు నెరవేరాలని సమస్యలు తొలగిపోవాలని కోరుకుంటారు. 2023 సంవత్సరానికి గాను మూడు రోజులపాటు నిర్వహించే ఫాతిమ మాత ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగింది.

నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక







నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు సాత్విక్, ఆకాష్ లు, నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు, హెచ్‌ఎం కె ఫ్లోరిన్స్ , స్కాలర్ షిప్ ఇన్చార్జి పిన్నింటి బాలాజీరావు లు శనివారం తెలిపారు. అనంతరం హెచ్‌ఎం ఫ్లోరెన్స్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అత్యుత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాత పరీక్షలు నిర్వహించి మెరిట్‌స్కాలర్ షిప్ అందిస్తున్నారని ప్రతినెల రూ.1000 ల చొప్పున నాలుగేళ్లపాటు రూ.48 వేల విద్యార్థులకు స్కాలర్ షిప్ వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు.

స్కాలర్ షిప్‌కు ఎంపికైన సాత్విక్, ఆకాశ్‌లను పాఠశాల ఉపాధ్యాయులు జె.ఉమారాణి, పి.రమణారావు, జి.శ్రీనివాస్, కె.సంతోష్ కుమార్, పి.బాలాజీ రావు, ఏ.ఉదయ్‌కుమార్, సిహెచ్.మాధవి, వి.మమత, ఏ.రవికుమార్, కె.మాధవి, జి.సుందర్,టి.మురళి, బి.రవీందర్, కె.మోహన్ రావు, ఓ.కష్ణ, ఏ.నీల, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ లు అభినందించారు.

సైన్స్ టాలెంట్ హంట్ పరీక్షలో సిద్ధార్థ విద్యార్థి ప్రతిభ

మండలంలోని సిద్దార్థ గురుకుల హైస్కూల్లో చదువుతున్న విద్యార్థి సైన్స్ టాలెంట్ హంట్ ఆన్లైన్ పరీక్షలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో బహుమతి సాధించినట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 11న వరంగల్ జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్లో డిఎస్ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సైన్స్ టాలెంట్ హంట్ ఆన్లైన్ పరీక్షలో చల్ల యశ్వంత్ అనేవిద్యార్థి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్‌తో పాటు షీల్డ్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థిని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అండేం కరుణాకర్ రెడ్డి, జక్కుల జగదీశ్వర్, దామెర గణేష్, బొజ్జ విజయ్, విష్ణు, రాజులు పాల్గొన్నారు.

బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు హేయం





నవతెలంగాణ-పరకాల

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ శనివారం ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మడికొండ శీను అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కూడలిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు .అనంతరం ర్యాలీగా వెళుతూ బండి సంజయ్ పై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం బిజెపి పార్టీ నాయకులకు సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వాక్యాలు మాట్లాడిన బండిసంజయ్ వెంటనే క్షమాపణ చెప్పకుంటే మహిళల పక్షాన తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం సిఐ కిషన్‌కు వినతిపత్రం అందజేస్తూ బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, స్థానిక కౌన్సిలర్లు, బి ఆర్ ఎస్ మహిళా పట్టణ అధ్యక్షులు కళావతి ,నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో, ఎంపీ బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ ,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, సర్పంచ్ కుడి తాడి అనిత రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల కార్యదర్శి జెడ్సన్, జాగతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, యూత్ నాయకులు సుర సాంబరాజు, అంబాల రాజకుమార్, వంచనగిరి స్వామి, శ్రవణ్, వినయ్ ,అనిల్, ఊట్కూరి కార్తీక్, పవన్ సాయి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌లో సివిల్ టెక్ ఫెస్ట్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయంలో సృజన్- 2023 సివిల్ టెక్ ఫెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాలిటెక్నిక్, ఎస్సార్‌యూ విద్యార్థులకి విడివిడిగా నిర్వహించిన కార్యక్రమంలో పోస్టర్ ప్రజంటేషన్ నిర్వహించారు. పలు అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన వారి నైపుణ్యాలను గుర్తించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ రీజినల్ హెడ్ వరంగల్ ఎన్.శ్రీనివాసరావు, నిట్ వరంగల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.శంకర్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ ఎండీ.సయ్యద్‌ముస్తాక్, హెడ్‌ఆఫ్‌డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్యామల, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి 8 కళాశాలల నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం నైపుణ్యాలను ప్రదర్శించడంతో విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అచ్చ తెలుగులో ముద్రించిన తెలుగు క్యాలెండర్ ను, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ శనివారం ఉదయం పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. అనంతరం దాని విశిష్టత గురించి, సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ఆచార్య ప్రభోదనంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్‌లను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీఅధ్యక్షుడు, సభ్యులు సదానిరంజన్ సిద్ధాంతి, రాణి, శివనారాయణ్ సింగ్, రేవతీ, సుమన్, కల్యాణి, వెంకట్, కల్పన, లింగమూర్తి, కవ్యాలక్ష్మి, కీర్తన్, సాకేత్ సింగ్, సుకినే సుధాకర్‌రావులు పాల్గొన్నారు.